శనివారం

17-08-2024

# ముందడుగు

దినపత్రిక

సంపుటి: 1, సంచిక: 427 పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయోచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp: 9491114616

email: mundadugu111@gmail.com

## దేశంలో మోగిన మరో ఎన్నికల నగారా

- జమ్మూకశ్మీర్, హరియాణాల్లో అసెంబ్లీ ఎన్నికలు
- ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్




ముందడుగు జాతీయం:

జమ్మూకశ్మీర్, హరియాణా రాష్ట్రాల్లో ఎన్నికల నగారా మోగింది. అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూ కశ్మీర్‌లో తొలిసారి అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి

### జమ్మూ కశ్మీర్‌లో మూడు దశల్లో..

జమ్మూ కశ్మీర్‌లో మూడు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడించారు. మొత్తం 90 స్థానాలకు గాను సెప్టెంబర్ 18 (24 స్థానాలకు), 25న (26 స్థానాలకు), అక్టోబర్ 1న (40 స్థానాలకు) మిగతా 2లో

# బంగ్లాలో హిందువులకు భద్రత కల్పిస్తాం

- మోడీకి బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రధాని ఫోన్
- ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా వెల్లడించిన ప్రధాని


ముందడుగు జాతీయం:

బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి నుంచి ఫోన్‌కాల్ వచ్చింది. ప్రస్తుత పరిణామాలపై ఇద్దరం మాట్లాడుకున్నాం. ప్రజాస్వామ్యం, సుస్థిరత, శాంతియుత, ప్రగతిశీల ప్రభుత్వానికి భారత్ మద్దతు ఉంటుందని పునరుద్ఘాటించాను. బంగ్లాలోని హిందువులు, మైనార్టీలకు భద్రత కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు'' అని ఎక్స్ వేదికగా ప్రధాని మోడీ పేర్కొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిన్న ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం మోడీ మాట్లాడుతూ.. ''బంగ్లాదేశ్‌లో మైనార్టీలైన హిందువుల భద్రత విషయంలో 140 కోట్ల మంది భారతీయులు ఆందోళనలో ఉన్నారు. భారత్ ఎప్పుడూ బంగ్లాదేశ్ పురోగతిని ఆశించే శ్రేయోభిలాషి. త్వరలోనే అక్కడి పరిస్థితులు సాధారణస్థితికి వస్తాయని ఆశిస్తున్నాను. అక్కడ ఉన్న మైనార్టీలు, హిందువుల సురక్షితను భారత్ కోరుకుంటోంది'' అని తన ప్రసంగంలో పేర్కొన్నారు. యూనస్ కూడా ఇటీవల మైనారిటీలు, హిందువులపై



జరుగుతున్న దాడులపై స్పందించారు. ''హక్కులు అందరికీ సమానం. మానవులంతా ఒకటే.. మన హక్కులు ఒకటే. మన మధ్య భేదాలకు తావు లేదు. దయచేసి సంయమనం పాటించండి. సమస్యల పరిష్కారంలో విఫలమైతే విమర్శించండి. మతమేదైనా ప్రజాస్వామ్యంలో అందరం మనుషులమే. సంస్థాగత ఏర్పాట్లలో లోపాల వల్ల సమస్యలు తలెత్తుతున్నాయి. వీటిని పరిష్కరించాల్సిన అవసరం ఉంది'' అని ఆయన పేర్కొన్నారు.




### మద్యం తాగడంలో తెలంగాణ రెండో స్థానం

మిగతా 3లో




### దోమల నియంత్రణకు ప్రత్యేక రైలు

మిగతా 3లో



### 'దేవర' నుంచి సైఫ్ అలీ ఖాన్ 'భైరా' గ్లింప్స్ రిలీజ్

మిగతా 4లో



### ఆమెకు న్యాయం చేసేదెవరు...?

మిగతా 5లో

# కేసీఆర్‌కు గవర్నర్, కేటీఆర్‌కు కేంద్రమంత్రి..?

- బీజేపీలో బీఆర్ఎస్ విలీనం వెంటనే పదవులు
- సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

ముందడుగు ఢిల్లీ:

బీఆర్ఎస్ పార్టీ బిజెపిలో విలీనం వార్తలపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఢిల్లీలో మీడియాతో ఆయన మాట్లాడారు. బీజేపీలో బీఆర్ఎస్ జరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్‌కు గవర్నర్, కేటీఆర్‌కు సెంట్రల్ మినిస్టర్ ఇస్తారన్నారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం జరిగిన వెంటనే కవితకు బెయిల్ కూడా మిగతా 2లో



## ఆసుపత్రిపై దాడిచేస్తే ఆరుగంటల్లోనే కేసు పెట్టండి

### కేంద్ర ఆరోగ్యశాఖ కీలక ఆదేశాలు




ముందడుగు జాతీయం:

పశ్చిమబెంగాల్ ఆర్‌జీ కర్ ఆసుపత్రిలో జరిగిన అత్యాచార ఘటనను నిరసిస్తూ చేపట్టిన ఆందోళనలు మిగతా 2లో

## దేశంలో మోగిన మరో
# ఎన్నికల నగారా

(మొదటిపేజీ తరువాయి)

పోలింగ్ నిర్వహించనున్నారు. అక్టోబర్ 4న ఫలితాలు వెలువడనున్నాయి.

### హరియాణాలో అక్టోబర్ 1న పోలింగ్

హరియాణాలో 90 అసెంబ్లీ స్థానాలకు గాను అక్టోబర్ 1 న పోలింగ్ నిర్వహించనున్నారు. అక్టోబర్ 4న ఓట్ల లెక్కింపు ఉంటుంది. మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించడం గత మూడు పర్యాయాలుగా కొనసాగుతోంది. అయితే, జమ్మూకశ్మీర్‌లో భారీ స్థాయిలో బలగాలను మోహరించే అవకాశం ఉండటంతో వీటిని వేర్వేరుగా నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. అందుకే జమ్మూకశ్మీర్, హరియాణా రాష్ట్రాలకు ఒకేసారి ఎన్నికలు జరపాలని నిర్ణయించినట్లు తెలిపింది.

# కేసీఆర్‌కు గవర్నర్, కేటీఆర్‌కు కేంద్రమంత్రి..?

(మొదటిపేజీ తరువాయి)

వస్తుందన్నారు. హరీష్ రావు అసెంబ్లీలో అపోజిషన్ లీడర్ అవుతారన్నారు. నలుగురు రాజ్యసభ సభ్యులు బీఆర్ఎస్ పార్టీ వారు ఉన్నారని, బీఆర్ఎస్ విలీనంలో కవితకు రాజ్యసభ పదవి ఇస్తారన్నారు. బీజేపీలో కేసీఆర్ బీఆర్ఎస్ ను విలీనం చేస్తారని, అయితే విలీనం చేయడం లేదని కేటీఆర్ అప్పుడప్పుడు అంటారే తప్పా ఎప్పుడూ చెప్పడం లేదన్నారు. ప్రధాని మోదీ, అమిత్ షా, చంద్రబాబు అందరితోనూ నాకు వ్యక్తిగత సంబంధాలు ఉన్నాయని సీఎం అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో



తెలంగాణకు నిధులు ఇవ్వడం, ఇవ్వకపోవడం వారి ఇష్టమన్నారు. రాష్ట్రానికి ఫండ్స్ ఇవ్వకపోతే రాజకీయంగా ఎదుర్కొంటామని సీఎం రేవంత్ అన్నారు.

## ఆసుపత్రిపై దాడిచేస్తే ఆరుగంటల్లోనే
# కేసు పెట్టండి

(మొదటిపేజీ తరువాయి)

హింసాత్మకంగా మారడంతో కొందరు దుండగులు ఆసుపత్రిలో విధ్వంసం సృష్టించారు. దీనిని కేంద్ర ఆరోగ్యశాఖ సీరియస్‌గా తీసుకుంది. ఈనేపథ్యంలో అన్ని ప్రభుత్వ ఆసుపత్రులకు శుక్రవారం ఆదేశాలు ఇచ్చింది. ఆసుపత్రి ప్రాంగణం లేక సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలపై దాడి జరిగిన ఆరు గంటల్లోపు పోలీసులు కేసు పెట్టాలని చెప్పింది. నిర్ణీత గడువులోగా ఫిర్యాదు అందకపోతే.. సంబంధిత ఆసుపత్రి హెడ్ దానికి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ''ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, ఇతర వైద్యసిబ్బందిపై దాడులు సర్వసాధారణమైనట్లు మా దృష్టికి వచ్చింది. విధుల్లో భాగంగా పలువురు సిబ్బంది శారీరక హింసకు గురయ్యారు. మరికొందరికి బెదిరింపులు వచ్చాయి. ఇందులో ఎక్కువ శాతం రోగి లేక రోగి



వెంట వచ్చిన వారివల్ల ఎదుర్కొన్నవే. దీనిని పరిగణనలోకి తీసుకొని ఆసుపత్రులకు ఆదేశాలు ఇచ్చాం. విధుల్లో ఉండగా వైద్య సిబ్బంది హింసను ఎదుర్కొంటే.. ఆరు గంటల్లోగా ఆసుపత్రి హెడ్ పోలీసులకు ఫిర్యాదు చేయాలి'' అని కేంద్రం వెల్లడించింది.

# ఆడు జీవితం చిత్రానికి అవార్డుల పంట

- ఉత్తమ నటుడు, ఉత్తమ దర్శకుడు సహా పలు పురస్కారాలు
- కేరళ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన

ముందడుగు కేరళ:

మలయాళ నటుడు పృథ్వీరాజ్ నటించిన 'ఆడు జీవితం.. ది గోట్ లైఫ్'కు అవార్డుల పంట పండింది. 2023 సంవత్సరానికి గానూ కేరళ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సినీ అవార్డుల్లో ఉత్తమ నటుడు, ఉత్తమ దర్శకుడు సహా పలు అవార్డులను ఈ చిత్రం దక్కించుకుంది. పృథ్వీరాజ్ సుకుమారన్ ఉత్తమ నటుడిగా ఎంపికవగా.. దర్శకుడు బ్లెస్సీ ఉత్తమ దర్శకుడిగా అవార్డును సొంతం చేసుకున్నారు.



కేరళ నుంచి వలస కార్మికుడిగా గల్ఫ్ వెళ్లి అక్కడ చిక్కుకున్న నజీబ్ పాత్రలో పృథ్వీరాజ్ సుకుమారన్ ఒదిగిపోయిన తీరు విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఎడారిలో ఆకలిదప్పలను ఎదుర్కొంటూ ఏళ్ల పాటు సాగించిన బతుకుపోరాటం ప్రేక్షకుల మన్ననలు అందుకుంది. ఈ పాత్ర కోసం పృథ్వీరాజ్ పడిన కష్టానికి ఈ రూపంలో తగిన గుర్తింపు దొరికిందంటూ సినీ ప్రేమికులు సోషల్‌మీడియాలో హర్షం వ్యక్తంచేస్తున్నారు.

## గంజాయి తరలిస్తున్న
# దంపతులు అరెస్ట్

### రెండు కిలోల గంజాయి స్వాధీనం



ముందడుగు క్రైం:

హైదరాబాద్ నగరంలో డ్రగ్స్, గంజాయి కట్టడి కోసం పోలీసులు తనిఖీలను ముమ్మరం చేశారు. ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి డ్రగ్స్ సరఫరాను అడ్డుకుంటున్నారు. తాజాగా అత్తాపూర్‌లో గంజాయి తరలిస్తున్న దంపతులను పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. అత్తాపూర్ ఫిల్లర్ నెంబర్ 162 వద్ద షకీల్ అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై భార్యతో కలిసి జలాలబాబా నగర్ వైపు వెళ్తున్నాడు. అనుమానం వచ్చిన పోలీసులు తనఖీలు చేశారు. ఈ తనిఖీలో రెండు కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తాండూరు నుంచి గంజాయిని తీసుకువచ్చి నగరంలో అమ్ముతున్నట్లు నిందితులు నేరం అంగీకరించారు. వారిపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# 40 శాతమే రుణమాఫీ చేశారు

### అందులో కూడా సవాలక్ష కొర్రీలు, ఆంక్షలు

బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్



ముందడుగు హైదరాబాద్:

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ పేరుతో ప్రజలను మోసం చేసిందని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. కేవలం 22.37 లక్షల మంది రైతులకు, రూ.17,934 కోట్ల మాత్రమే రుణమాఫీ చేశారని విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన భారాస నేతల మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. రుణమాఫీ 40 శాతం మాత్రమే పూర్తి చేశారని చెప్పారు. ''రుణమాఫీలో అనేక కటింగ్‌లు పెట్టారు. సవాలక్ష కొర్రీలు, ఆంక్షలు విధించారు. సీఎం అంటే కటింగ్ మాస్టర్‌లా తయారయ్యారు. డిసెంబరు 9 నుంచి ఆగస్టు 15వరకు రుణమాఫీని జాప్యం చేశారు. బ్యాంకులకు 9 నెలల వడ్డీ ఎవరు కడతారు?రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి పేరుతో యువతను మోసం చేశారు'' అని కేటీఆర్ విమర్శించారు.

ముందడుగు
శనివారం, 17-08-2024, హైదరాబాద్

# దోమల నియంత్రణకు ప్రత్యేక రైలు

- ట్రాక్‌లతోపాటు 60 మీటర్ల వరకు పిచికారీ
- మస్కిటో టర్మినేటర్ ఆన్ వీల్స్ ప్రారంభం



ముందడుగు జాతీయం:
ఢిల్లీ రైల్వే డివిజన్ దోమల నివారణకు ప్రత్యేక రైలు ప్రారంభించింది. 'మస్కిటో టర్మినేటర్ ఆన్ వీల్స్' పేరుతో ఈ ప్రత్యేక రైలు శుక్రవారం ట్రాకుల వెంబడి పరుగులు పెట్టినట్లు ఓ ప్రకటనలో వెల్లడించింది. మున్సిపల్ కార్పొరేషన్ సమకూర్చిన ప్రత్యేక పరికరం 'డీబీకేఎం'ను ఓ వ్యాగన్‌పై అమర్చారు. ఆ పరికరం రైలు కదులుతున్న సమయంలో ట్రాక్‌లతోపాటు 50 నుంచి 60 మీటర్ల దూరం వరకూ దోమల నివారణ మందును పిచికారీ చేస్తుంది. రథ్‌ధానా నుంచి ఆదర్శనగర్ మీదుగా బాడ్లీ వరకు వెళ్లి.. మళ్లీ న్యూఢిల్లీకి తిరిగి చేరుకుంటుంది'' అని రైల్వే అధికారులు పేర్కొన్నారు.

### దోమల లార్వా నియంత్రణ కోసం

దోమల నియంత్రణే లక్ష్యంగా సెప్టెంబర్ 21 వరకు ఈ ప్రత్యేక రైలు నడపనున్నట్లు అధికారులు వెల్లడించారు. దేశ రాజధాని పరీవాహక ప్రాంతంలో ఈ రైలు చక్కర్లు కొట్టనుంది. ఈ సీజన్‌లో పెరిగే దోమల లార్వాలను నియంత్రించడమే లక్ష్యంగా.. ఈ తరహా సమస్య ఉన్న ప్రదేశాల్లో రెండు రౌండ్లు చుట్టేయనుంది. ఈ ప్రత్యేక రైలు ఒక్క రౌండ్‌లో సుమారు 75కిలోమీటర్లు మేర ట్రాక్‌ల వెంబడి ప్రయాణిస్తూ దోమల మందును పిచికారీ చేస్తుంది. రైల్వే ట్రాక్‌ల పక్కనే గుంతల్లో ఉన్న దోమల బెడదను నియంత్రించి చుట్టూ ఉన్న ప్రదేశాల్లో నివసించే ప్రజలకు ఆరోగ్య భద్రతకు కల్పించేందుకు ఈ ప్రత్యేక రైలును నడుపుతున్నట్లు రైల్వే అధికారులు పేర్కొన్నారు. అదే సమయంలో రైల్వే కాలనీలు, పాడైన నీటి కాల్వలు, పరిశుభ్రంగా లేని రైల్వే భూములు.. ఇలా రైల్వేకు సంబంధించిన పలు ప్రాంతాల్లో దోమల నియంత్రణ స్ప్రేను పిచికారీ చేయనున్నారు.

# మద్యం తాగడంలో తెలంగాణ రెండో స్థానం

- నగరాల్లో కంటే గ్రామాల్లోనే మందుబాబులు ఎక్కువ
- మద్యం ఎక్కువగా తాగే మహిళలు అరుణాచల్ ప్రదేశ్




ముందడుగు జాతీయం:
భారతదేశంలో మద్యం వినియోగంపై జాతీయ కుటుంబ సంక్షేమంపై కేంద్ర కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సర్వే చేయించింది. ఈ సర్వేలో మద్యం వినియోగానికి సంబంధించి ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. దేశంలో నగరాల్లో కంటే గ్రామాల్లోనే ఎక్కువగా మద్యం సేవిస్తున్నారని సర్వే స్పష్టం చేసింది. ప్రస్తుతం బీహార్, గుజరాత్, మిజోరాం, నాగాలాండ్ రాష్ట్రాల్లో మద్యపాన నిషేధం అమలులో ఉంది.

### వయస్సుల వారీగా..

దేశంలో 15 ఏళ్ల కంటే ఎక్కువ వయస్సు ఉన్న పురుషులు 18.7%, 15 ఏళ్ల కంటే ఎక్కువ వయసున్న స్త్రీలలో 1.3% మంది మద్యపానం చేస్తున్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలుగా విభజించినట్లయితే.. గ్రామీణ ప్రాంతాల్లోని స్త్రీలలో 1.6% మంది, పట్టణ ప్రాంత స్త్రీలలో 0.6% మంది మద్యం సేవిస్తున్నారు. పురుషుల విషయానికొస్తే పట్టణ ప్రాంతాల్లో 16.5% మంది, గ్రామీణ ప్రాంతాల్లో 19.9% మంది మద్యం సేవిస్తున్నారు.

### రాష్ట్రాల వారీగా

దేశంలో అత్యధిక సంఖ్యలో పురుషులు తాగుబోతులుగా ఉన్న రాష్ట్రాలలో అరుణాచల్ ప్రదేశ్ మొదటి స్థానంలో ఉంది. ఈ రాష్ట్రంలో 52.6% మంది పురుషులు మద్యం ప్రియులు ఉన్నారు. ఆ తర్వాత స్థానంలో తెలంగాణ ఉంది. తెలంగాణ రాష్ట్రంలో 43.4% మంది పురుషులు మద్యాన్ని ఆస్వాదిస్తున్నారు. ఆ తర్వాత స్థానాల్లో వరుసగా సిక్కిం (39.9%), అండమాన్ (38.8%) మూడో స్థానంలో ఉన్నాయి. తర్వాత స్థానాల్లో వరుసగా మణిపూర్ (37.2%), గోవా (36.8%), ఛత్తీస్‌గఢ్ (34.7%) ఉన్నాయి. అతి తక్కువ మద్యం సేవించే రాష్ట్రాల జాబితాలో లక్షదీప్ అగ్రస్థానంలో ఉంది. ఇక్కడ 0.4 శాతం మంది పురుషులు మద్యపానం చేస్తున్నారు. తర్వాత స్థానాల్లో గుజరాత్ (5.8%), జమ్మూ & కశ్మీర్ (8.7%), రాజస్థాన్ (11%), మహారాష్ట్ర (13.9%), ఉత్తరప్రదేశ్ (14.5%) ఉన్నాయి.

### మద్యం తాగే మహిళలు..

మహిళల పరంగా చూస్తే.. అత్యధికంగా అరుణాచల్ ప్రదేశ్‌లో 24.2% మంది మహిళలు మద్యం సేవిస్తున్నారు. తర్వాత స్థానాల్లో సిక్కిం (16.2%), అస్సాం (7.3%), తెలంగాణ (6.7%), జార్ఖండ్ (5.7%), అండమాన్ (5%), ఛత్తీస్‌గఢ్ (4.9%) ఉన్నాయి. దేశంలోని ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, మణిపూర్, మేఘాలయ, త్రిపుర, ఒడిశాలలో మద్యపానం ఎక్కువగా ఉంది. జాతీయ కుటుంబ సంక్షేమ సర్వేను ప్రతి మూడేళ్లకోసారి నిర్వహిస్తారు. మార్చి 2022లో ప్రచురితమైన ఈ అధ్యయనం 2019 నుంచి 2021 వరకు మూడేళ్ల డేటాను తెలియజేస్తున్నది. తదుపరి అధ్యయనం 2026లో ప్రచురితం కానుంది.

# హోప్ ఆన్ కంగారూ బ్రాండ్ అంబాసిడర్‌గా అదితి సిరి గాయిత్రి మారంరాజు

## అధికారికంగా ప్రకటించిన హరీష్ బిసామ్




ముందడుగు హైదరాబాద్:
హోప్ ఆన్ కంగారూ, స్పోర్ట్స్ మరియు లీడర్‌షిప్ డెవలప్‌మెంట్ ఇనిషియేటివ్, తన బ్రాండ్ అంబాసిడర్‌గా అదితి సిరి గాయత్రీ మారంరాజుని నియమించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని మాదాపూర్‌లోని జుబ్లీ రిడ్జ్ హోటల్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ ప్రకటన చేశారు. హోప్ ఆన్ కంగారూ ఫ్యామిలీకి అదితి సిరి గాయత్రీ మారంరాజుని స్వాగతించడం మాకు చాలా ఆనందంగా ఉంది" అని హోప్ ఆన్ కంగారూ వ్యవస్థాపకుడు మరియు మేనేజింగ్ డైరెక్టర్ హరీష్ బిసామ్ అన్నారు. "ఆమె విశిష్టమైన వంశం మరియు సమాజంపై సానుకూల ప్రభావం చూపేందుకు ఆమె స్వంత అంకితభావంతో మా లక్ష్యంతో సంపూర్ణంగా సరిదిద్దపడుతుందన్నారు. మా కార్యక్రమాల ద్వారా యువతీ, యువకులను ఉత్సాహపరచడానికి అదితితో కలిసి పనిచేయడానికి మేము ఎదురుచూస్తున్నాము."

"భారతదేశంలో హోప్ ఆన్ కంగారూకి అధికారిక బ్రాండ్ అంబాసిడర్‌గా నియమితులైనందుకు నేను గౌరవంగా భావిస్తున్నాను" అని అదితి సిరి గాయత్రి మారంరాజు అన్నారు. "ఈ అవకాశం నాకు నా ముత్తాత అందించిన నాయకత్వం మరియు సేవ యొక్క వారసత్వాన్ని పెంపొందించడానికి వీలు కల్పిస్తుంది. క్రీడలు మరియు వ్యక్తిగత అభివృద్ధి ద్వారా మన దేశంలోని యువతకు సాధికారత కల్పించేందుకు కంగారూపై హోప్‌తో కలిసి పనిచేయడానికి నేను సంతోషిస్తున్నాను."

ముందడుగు
శనివారం, 17-08-2024, హైదరాబాద్

## ఆగష్టు 19న బాలాజీ గోల్డ్ అండ్ డైమండ్
# జ్యువెల్లర్స్ ప్రారంభం





ముందడుగు హైదరాబాద్
హైదరాబాద్‌కు చెందిన బాలాజీ గోల్డ్ అండ్ డైమండ్ జ్యువెల్లర్స్ ఆగస్టు 19న నగరంలో తన తొలి స్టోర్‌ను ఘనంగా ప్రారంభిస్తున్నట్లు సగర్వంగా ప్రకటించింది. ఇది ఫైన్ జ్యువెలరీ ప్రపంచంలోనే ఒక ప్రతిష్ఠాత్మక కార్యక్రమం. హైదరాబాద్ ఫిల్మ్ నగర్ రోడ్ నెం.4లో ఈ స్టోర్ ఉంది. ఈ కొత్త బొటిక్ ల్యాబ్ లో రూపొందించిన వజ్రాలు, వెండి, బంగారు ఆభరణాల అద్భుతమైన సేకరణతో లగ్జరీని పునర్నిర్వచిస్తుంది. బాలాజీ గోల్డ్ అండ్ డైమండ్ జ్యువెల్లర్స్ తాజా ఆఫర్ల ప్రివ్యూకు ప్రీ-లాంచ్ ఈవెంట్ వేదికైంది. ఈ సందర్భంగా బాలాజీ గోల్డ్ అండ్ డైమండ్ జ్యువెల్లర్స్ ఎండీ డాక్టర్ జి. మధుసూదన్ మాట్లాడుతూ, "ఆగస్టు 19, 2024 న మా మొదటి స్టోర్‌ను ప్రారంభించి, మా ప్రత్యేకమైన ఆఫర్లను సమాజానికి అందించడానికి మేము సంతోషిస్తున్నాము. ల్యాబ్ గ్రోన్ వజ్రాలు, వెండి, బంగారు ఆభరణాల ఎంపికలో మా నిబద్ధత ప్రతిబింబిస్తుంది. లగ్జరీ అనేది ఎప్పుడూ అందంగా ఉండటమే కాకుండా బాధ్యతాయుతంగా, అందుబాటులో ఉండాలని మేము నమ్ముతాము" అని చెప్పారు.

# నేషనల్ ఫిలిం అవార్డుల్లో టాలీవుడ్‌కు నిరాశే.!

70వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో ఈసారి తెలుగు సినిమాలకు నిరాశే ఎదురైన విషయం తెలిసిందే. గతేడాది పురస్కారాల్లో 'ఆర్ఆర్ఆర్' 'పుష్ప' చిత్రాలు సత్తా చాటితే ఈసారి మాత్రం తెలుగు కేటగిరిలో తప్ప ఒక్క అవార్డు గెలవకపోవడం నిరాశ కలిగించే విషయం అని చెప్పవచ్చు. 2023 అవార్డుల్లో 'ఆర్ఆర్ఆర్' ఆరు అవార్డులతో, పుష్ప చిత్రం రెండు పురస్కారాలతో జాతీయ స్థాయిలో సత్తా చాటాయి. పుష్ప సినిమాకు గాను ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్ అవార్డు గెలుచుకుని తెలుగు వెండితెర 68 ఏళ్ల కలను సాకారం చేశాడు. ఇవే కాకుండా కొండపొలం, ఉప్పెన సినిమాలు కూడా అవార్డులను అందుకున్నాయి. అయితే ఈసారి కూడా తెలుగు సినిమాలకు అవార్డులు వస్తాయని అందరు భావించారు. ముఖ్యంగా 2022లో విడుదలైన తెలంగాణ నేపథ్యంలో వచ్చిన బలగంతో పాటు విరాట పర్వం, మేజర్, సీతారామం, డీజే టిల్లు, చిత్రాలకు అవార్డులు వస్తాయని ప్రేక్షకులతో పాటు సినీ ప్రముఖులు భావించారు. అయితే వీరి ఆశలను ఆవిరి చేస్తూ తెలుగు నుంచి ఒక్క చిత్రం మాత్రమే నేషనల్ అవార్డు గెలుచుకుంది.

## క్లినికల్ ఇన్ఫెక్షియస్ డిసీజెస్ సొసైటీ
# 14వ వార్షిక సమావేశం




ముందడుగు హైదరాబాద్:
క్లినికల్ ఇన్ఫెక్షియస్ డిసీజెస్ సొసైటీ 14వ వార్షిక సమావేశం శుక్రవారం 16న హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో ప్రారంభమైంది. భారతదేశంపై దృష్టి సారిస్తూ నిర్వహించిన ఈ సదస్సు అంటువ్యాధుల నిర్వహణలో తాజా పురోగతులను, సవాళ్లపై చర్చలను ప్రోత్సహించేందుకు సరైన వేదికగా పనిచేస్తుంది. ఈ ఏడాది సదస్సు ముఖ్యాంశాలు భారతదేశంలో ప్రజారోగ్యానికి ముప్పు తెచ్చే రెండు క్లిష్టమైన సవాళ్లను సూచిస్తాయి: యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ మరియు ఎమర్జింగ్ ఇన్ఫెక్షన్లు.


### యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్: నిశ్శబ్ద మహమ్మారి

యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ భయంకరమైన పరిణామాలతో నిశ్శబ్ద మహమ్మారిగా కొనసాగుతోంది. ముఖ్యంగా భారతదేశంలో, ప్రపంచవ్యాప్తంగా డ్రగ్-రెసిస్టెంట్ ఇన్ఫెక్షన్లు అత్యధిక భారాన్ని కలిగి ఉన్నాయి. ప్రస్తుతం, భారతదేశంలో సుమారు 1 మిలియన్ ఎఎంఆర్-సంబంధిత మరణాలు సంభవిస్తున్నాయి. ప్రతి ఏటా ప్రపంచవ్యాప్తంగా 5 మిలియన్ల మరణాలు సంభవిస్తున్నాయి. అలాగే, 2050 నాటికి, ఎఎంఆర్ ఏడాదికి 10 మిలియన్ల మరణాలకు కారణం అవుతుందని అంచనా. ఇది క్యాన్సర్ సంబంధిత మరణాలను అధిగమిస్తుంది.

## 'దేవర' నుంచి సైఫ్ అలీ ఖాన్
# 'భైరా' గ్లింప్స్ రిలీజ్




ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'దేవర' (Devara). ఈ సినిమాను సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. జనతా గ్యారేజ్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ సినిమా రానుండటంతో భారీ అంచనాలు ఉన్నాయి. ఇక రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో జాన్వీకపూర్ కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ స్టార్ నటుడు సైఫ్ అలీఖాన్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. ఇదిలావుంటే నేడు సైఫ్ అలీ ఖాన్ పుట్టినరోజు. ఈ సందర్భంగా మేకర్స్ సైఫ్‌కి విషెస్ తెలుపుతూ.. దేవర నుంచి భైరా గ్లింప్స్ విడుదల చేశారు. ఈ వీడియోలో యోధుడిలా కనిపిస్తున్న భైరా మల్ల యుద్ధంలో ప్రత్యర్ధిని ఎత్తి విసిరేస్తున్నట్టుగా వీడియోలో చూపించారు. ప్రస్తుతం ఈ వీడియో గూస్ బంప్స్ తెప్పిస్తుంది. విస్మరణకు గురైన ఓ తీర ప్రాంతం నేపథ్యంలో హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై సుధాకర్, హరికృష్ణ కె ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ స్వరకర్త.



# వీరమల్లు పోరాటాలు

పవన్‌కల్యాణ్ 'హరిహరవీరమల్లు'కు చెందిన కీలకమైన అప్‌డేట్ వచ్చేసింది. ఈ నెల 14 నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను ప్రారంభించినట్టు మేకర్స్ ప్రకటించారు. ఈ షెడ్యూల్‌లో స్టంట్ కొరియోగ్రఫర్ సిల్వ నేతృత్వంలో భారీ యుద్ధ సన్నివేశాలను చిత్రీకరించనున్నట్టు వారు తెలిపారు. ఈ చిత్రీకరణలో దాదాపు 500మంది ఫైటర్లు, జూనియర్ ఆర్టిస్టులు పాల్గొంటున్నారని, మరికొద్దిరోజుల్లో పవన్‌కల్యాణ్ కూడా షూటింగ్‌లో పాల్గొంటారని దర్శకుడు జ్యోతికృష్ణ చెప్పారు. మునుపెన్నడూ చూడని విధంగా ఓ అద్భుతమైన యోధుడిగా పవన్‌కల్యాణ్ ఇందులో కనిపిస్తారని, ఆయన కెరీర్‌లోనే తొలి ఫిక్షనల్ మూవీ ఇదని, అన్ని కార్యక్రమాలనూ త్వరితగతిన పూర్తి చేసి త్వరలోనే 'హరిహరవీరమల్లు పార్ట్ 1'ను విడుదల చేస్తామని జ్యోతికృష్ణ తెలిపారు. బాబీడియోల్, అనుపమ్‌ఖేర్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: మనోజ్ పరమహంస, సంగీతం: ఎం.ఎం. కీరవాణి, నిర్మాత: ఎ.దయాకర్‌రావు, సమర్పణ: ఏ.ఎం. రత్నం, నిర్మాణం: మెగా సూర్య ప్రొడక్షన్స్.

ముందడుగు
శనివారం,
17-08-2024,
హైదరాబాద్



# ఆమెకు న్యాయం చేసేదెవరు...?

- న్యాయం చేయాల్సిన సిఎం రోడ్డెక్కింది..
- మమతా బెనర్జీ తీరుపై భిన్నాభిప్రాయాలు..

ముందడుగు పశ్చిమబెంగాల్:

కన్ను మూస్తే ఒక అఘాయిత్యం.. అడుగడుగునా వేధింపులు.. నిత్యకృత్యంగా మారిన మహిళలపై అత్యాచారాలు.. సంఘటన జరిగినప్పుడు మాత్రమే గళమెత్తే సమాజం.. సమాజానికి తగ్గట్టుగా స్పందించే పాలనాయంత్రాంగం.. అప్పటికప్పడే రూపుదిద్దుకునే చట్టాలు.. మళ్లీ మామూలుగా మారుతున్న సంఘటనలు.. ఒక నిర్భయ, ఒక దిశ ఎన్ని చట్టాలు వచ్చినా పసి పిల్లల నుంచి పండు ముసలి నుంచి దారుణాలు ఆగడమే లేదు.. పశ్చిమబెంగాల్ కలకత్తాలో జరిగిన ఒక జూనియర్ వైద్యురాలి అత్యంత దారుణమైన అత్యాచార, హత్యపై న్యాయం చేయాల్సిన ఒక రాష్ట్ర మహిళ ముఖ్యమంత్రే బాధిత మహిళకు న్యాయం చేయాలంటూ రోడ్డెక్కింది.. మరీ న్యాయం చేసేదెవరంటూ దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

## ఎవరు ఎవరికి న్యాయం చేయాలి దీదీ ?



ఒక జూనియర్ వైద్యురాలు అత్యంత దారుణంగా అత్యాచారం, హత్యకు గురైతే ఎవరు న్యాయం చేయాలి. పశ్చిమ బెంగాల్ సీఎం ఎందుకు మీకు రోడ్డెక్కడానికి వారం పట్టింది ?. 10/08/2024 నాడు మీరు రోడ్డు మీదికి వచ్చి నిరసన తెలిపి ఉంటే మిమ్మల్ని నమ్మేవాళ్లం దీదీ ! 16వ తేదీ ఎన్నికల స్టంట్ లాగా, ప్రజావ్యతిరేకత పెరిగి పోతోందని గ్రహించి మీరు రోడ్డు మీదికి వస్తే నమ్మే ప్రజలు ఇక్కడ ఎవరూ లేరు దీదీ ! ఉన్న సాక్ష్యాలను 15 ఆగస్టు అర్ధరాత్రి ధ్వంసం చేస్తూంటే సాక్ష్యంగా నిలబడిన మీ పోలీసు బాసులను తీసుకోని ఇప్పుడు ర్యాలీకి బయలు దేరావా దీదీ ?.. దొంగే దొంగా దొంగా అని అరిచినట్టు అనిపిస్తోంది మాకు..!

- డాక్టర్ చక్రపాణి. సంగారెడ్డి




## న్యాయం అంటూ సిఎం నిరసన చేయడమా..?



ఒక మహిళకు న్యాయం చేయాల్సిన ఒక రాష్ట్ర మహిళ ముఖ్యమంత్రి రోడ్ల పైకి న్యాయమంటూ రావడం చూస్తుంటే పెద్ద కామెడిలా, ఒక డ్రామాలా ఉంది. ఒక ముఖ్యమంత్రి ఇలా న్యాయం కావాలంటూ రోడ్లపైకి రావడంపై దేశ ప్రజలు అయోమయంలో ఉన్నారు. ఒక జూనియర్ వైద్యురాలు అత్యంత దారుణంగా అమానుషానికి గురైతే తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాల్సిన సిఎం ప్రవర్తన విడ్డూరంగా కనిపిస్తోంది. ఒక మహిళకు న్యాయం చేయలేని, ఒక మహిళ సిఎం మమతా బెనర్జీ నిరసన చూసిన దేశ ప్రజలకు ఏం దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు.

- డా. స్రవంతి. హైదరాబాద్

## కుట్రపూరితంగానే చంపేశారు

అత్యాచారం వెనుక అనేక అనుమానాలు బలపడుతున్నాయి. ఒక వెయ్యి మంది దుండగులు సంఘటన జరిగిన ఆసుపత్రిపై దాడి చేసి మొత్తం ధ్వంసం చేశారు. అంటే ఇది చిన్నవిషయం కాదు. దీని వెనుక పెద్దపెద్ద వాళ్లు ఉన్నారని తెలుస్తోంది. ఇది ఒక మహిళపై జరిగిన దాడి కాదు, ఒక వైద్యురాలిపై జరిగిన దాడి కాదు. దీని వెనకాల ఏదో లోతైన కారణాలు ఉన్నాయి. ఆ అమ్మాయి ఏదో బయటపెట్టాలని ప్రయత్నిస్తుంటే కుట్రపూరితంగానే చంపారు. ఇది ప్రజా సమస్య. ప్రశ్నించే గొంతుకను చంపేశారు. దేశ ప్రజల నుంచి అన్ని సంఘాల నుంచి ఉద్యమం రావాలి. నిజాలు ఏంటో బయటపెట్టాలి. అప్పుడు మరణించిన మహిళకు న్యాయం చేసిన వాళ్లమవుతాం. అలాంటివి మళ్లీ పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠినచర్యలు తీసుకోవాలి.



- డా. ప్రతిభాలక్ష్మి. హైదరాబాద్

## పథకం ప్రకారం చేసిన హత్యనే



ఆరోగ్యశాఖ మంత్రి, హోం మంత్రి మరియు రాష్ట్రాన్ని పాలించే ముఖ్యమంత్రి హోదాలో అధికారంలో ఉండి కూడా వారం గడిచినా ఏలాంటి చర్యలు తీసుకోలేదు. న్యాయం చేయాల్సిన ముఖ్యమంత్రి న్యాయం కావాలంటూ రోడ్ల మీదికి రావడం ఏంటో అర్థం కావడం లేదు. ఒక మహిళ వైద్య విద్యార్థిని అత్యంత దారుణంగా అత్యాచారం చేసి కొట్టి చంపారు. ఆసుపత్రిలో ఆధారాలు ఎక్కడ దొరికిపోతాయని గుండాలచే దాడి చేపించారంటే ఈ సంఘటనలో ఎంతమంది పెద్దవాళ్లు ఉన్నారో అనే అనుమానం పెరిగిపోతుంది.

- డా. కీర్తన. ఉస్మానియా..

## రాజకీయ నాటకమే దీదీ నిరసన

పశ్చిమ బెంగాల్ కలకత్తాలోని ప్రభుత్వ కాలేజీలో జరిగిన అత్యాచార ఘటనపై దర్యాప్తు చేపట్టాలని ఆదేశించాల్సిన సిఎం రోడ్లపైకి వచ్చి నిరసన చేయడం ఆశ్చర్యంగా ఉంది. సీఎం హోదాలో అధికారం చేతిలో ఉన్నప్పటికీ, ఈ చర్యల్ని తీసుకోకుండా, కేవలం న్యాయం కోసం రోడ్ల మీదికి రావడం ఒక రాజకీయ నాటకమే. ఈ విధంగా సర్కార్ నియంత్రణలో ఉండి ఇలాంటి చర్యలు చేయడం సరికాదు. ఆమె నిర్లక్ష్య రాజకీయ అవసరాల కోసం కేంద్ర ప్రభుత్వంపై దుమ్ము ఎగరేయడానికి ప్రయత్నిస్తోంది. రోజులు గడుస్తున్నాయి కాని ఒక వైద్యురాలి దారుణానికి బాధ్యులెవరో తెల్చలేని వ్యవస్థలో మనం ఉండడం సిగ్గుచేటు.



- డా. సురేఖ. వైజాగ్